సుజాత బుక్స్ & ఫోటో ఫ్రేమింగ్

మెయిన్ రోడ్, కాశీబుగ్గ

భక్తి పురాణ పుస్తకములు, కేలండర్లు, పంచాంగములు మొదలగు అన్ని జనరల్ పుస్తకములు లభించును. మరియు దేవుని కేలండర్లు, మొదలగు అన్ని సైజుల కేలండర్లు లభించును. మరియు హోల్‌సేల్ & రిటైల్‌గా అమ్మబడును.

ఫోటోలు అందముగా లామినేషన్ చేయబడును.

భవాని గిఫ్ట్స్ & డెకరేషన్ సెంటర్

హైస్కూల్‌రోడ్, కాశీబుగ్గ - 532 222

మావద్ద గిఫ్ట్ ఐటమ్స్ మరియు అన్నిఫంక్షన్‌లకు, పూజలకు డెకరేషన్ ఐటమ్స్ లభించును.

కాళీమాత బుక్ స్టోర్స్

జిరాక్స్ & కలర్ జిరాక్స్ & లామినేషన్

హైస్కూల్‌రోడ్, కాశీబుగ్గ

ఆదిత్య ప్రింటర్స్, హైస్కూల్ రోడ్, కాశీబుగ్గ, సెల్ : 9290358275

శ్రీ గౌరి పౌర్ణమి

వ్రతకథ మరియు పాట

వెల : రూ॥ 15-00 లు

సుజాత బుక్స్ & ఫోటో ఫ్రేమింగ్

హైస్కూల్ రోడ్, కాశీబుగ్గ

గౌరి పౌర్ణమి వ్రతకథ

పూర్వము పుష్కర ద్వీపమందు వారణాసి అను పట్టణమందు విశ్వేశ్వరుడు, పార్వతీదేవిలకు గల ఆలయములలో అనుదినము పూజలు చేయుట వలన అచ్చట అన్ని వర్ణములవారు మహాధనవంతులుగా నుండిరి.

ఒకప్పుడు విదేశీయుడగు సర్వేశ్వరుడను పేరు గల ఒక బీద బ్రాహ్మణుడు కుటుంబముతో అక్కడకు వచ్చి, పెద్దల-నాశ్రయించి, విశ్వేశ్వరాలయమందు బస ఏర్పరచుకొని, పత్ర-పుష్పదికములను భద్రపరచి ఆలయములో రెండు యాదముల పర్యాంతము తపస్సు చేసుకొని పిమ్మట, అభిషేకమైన చరణామృతమును ప్రజలకు ఇచ్చి, ఒక పైసనైన యాచించకుండ ఆ చరణామృమేహారముగా నియమించుకొనుచుండెను. ఇతని భార్య పరమ పతివ్రతా-శిరోమణి ఇందుమతి అను పేరుగల ఆమెకూడా ఆ ప్రకారమే అనుదినము భర్తగారికన్న ముందుగా లేచి, ప్రాతఃకాల నిత్యకృత్యములను తీర్చుకొని పార్వతి ఆలయమందు తపస్సు చేసి, పార్వతీపూజ గావించి భర్త చెంత జేరుచుండెను. ఈ ఉభయులు ఈరీతిగా నియమించుకొనుటబట్టి పిల్లవాండ్రు

అన్నము, బట్టనిమ్మని నిర్బంధపరచుచుండిరి. ఏదియెలగుండినను సర్వేశ్వరునిపై ధ్యానము నుంచి ఇతరుల నెవ్వరిని యాచించలేదు. ఒక రోజున ఇందుమతి యీ చిన్నవాండ్రు పెట్టుచుండెడి బాధలకు నోర్వజాలక, దరిద్ర భాధవోర్వలేక పార్వతీదేవి ఆమె భక్తి తాత్పర్యంనకు మెచ్చి సర్వాభరణాలంకృతురాలై రక్తవస్త్రము ధరించి స్వప్నమందు ప్రత్యక్షమై "ఓ ఇందుమతి ఏల దుఃఖించెదవు. నేనుండ నీకువచ్చిన లోపమేమి కారణమేదో" చెప్పమని కోరగ ఇందుమతి పార్వతీదేవి అని తెలుసుకొన్నదై "తల్లిదీనజన కల్పవల్లి నాకుజ్ఞానము కలిగిన నుండి నిన్ను తప్పవేరొకరిని ధ్యానించలేనిదానను. నా యందు నీకటాక్షము లేనందున యీ దరిద్రము అనుభవించుచూ నా పిల్లల గోడును చూడజాలక దుఃఖించుచున్నాను." అని మొరపెట్టుకొనినంతట పార్వతీ "ఓ పుణ్యాత్మురాలా నీకు వచ్చిన యిబ్బందిలేదు. నేనొక వ్రతము చెప్పుచున్నాను. అది నీవు చేసినచో నీకు అష్టఐశ్వర్యములు, అయిదవతనము కలుగును. కనుక నీవు ముఖ్యముగా ఈ వ్రతమును చేయవలెను." ఇందుమతి "విస్తారంగా చెప్పుము." అని ప్రార్థించగా, పార్వతీదేవి

ఇలాచెప్పను. "ఈ వచ్చే అశ్వయుజ శుక్ల పౌర్ణమికి గౌరిపౌర్ణమి అని పేరు. ఆ దినమందు ఉదయమున లేచి, స్నానము చేసి, ఇల్లు అలికి ముగ్గులు పెట్టి, చంద్రోదయం కాగానే స్నానాదికృత్యములు తీర్చుకొని, సన్నికల మీద పసుపుచే గౌరిదేవి రూపముగా నిర్మించి, పురోహితుని ద్వారా ప్రాణ ప్రతిష్టాదిగాగల షోఢశోపచారములను చెప్పించుకుంటు నీవు పూజచేసి కథ చెప్పుకొని అక్షతలు శిరస్సున వేసుకొని బ్రాహ్మణుల వలన ఆశీర్వచనము పొంది వారిని ఫలప్రదానమునిచ్చి నన్ను ధ్యానించి, నా ప్రసాదమును భుజించవలెను. ఇలా చేసినచో అవస్యము అష్టఐశ్వర్యములను ఇచ్చెదను." అనిచెప్పి అంతార్ధానమాయేను. తర్వాత ఆమెకు తెలివచ్చి అక్కడనుంచి పార్వతీదేవియందే ధ్యానముతో శ్రద్ధగా పూజ చేయుచుండెను. అంతట కొన్ని దినాలకు గౌరీపౌర్ణమి వచ్చెను. ఆ రోజున స్వప్నమందు పార్వతీదేవి చెప్పిన ప్రకారం వ్రతం విధిగా చేయగా పార్వతీదేవి కటాక్షించి ఆ దేశపు రాజునకుస్వప్నమందు ప్రత్యక్షమై "నీ దేశమందు వారణాసి అను పట్టణంలో విశ్వేశ్వరాలయంలో సర్వేశ్వరుడను బ్రాహ్మణుడు అతని భార్య పిల్లలతో తపస్సు చేయుచున్నాడు.

వారిని పిలిపించి రెండు గ్రామములు దానవిక్రయాది సర్వాధికారములుగా వారికిచ్చినట్లయిన నీకు రాజ్యాభివృద్ధి కలుగును. తప్పకుండా దానమివ్వవలెను." అని అంతర్ధానమైనది. పిమ్మట మహారాజు తక్షణము బయలుదేరి ఆలయంనకు వచ్చి బ్రాహ్మణ దంపతులను దర్శించి నమస్కరించి "ఓ పుణ్యదంపతులారా మీ వలన నా యొక్క సమస్తమైన పాపములు నశించినవి. లోకమాతయగు పార్వతీదేవి స్వప్నమందు దర్శనమిచ్చి మీకు రెండు గ్రామాలు దానముగా ఇవ్వవలసినదని ఆజ్ఞాపించిరి. ఆ ప్రకారమే నేనిచ్చున్నాను. నన్ను ఆశీర్వచనము చేయుచుండవలెను." అని చెప్పగా సర్వేశ్వరుడు అను బ్రాహ్మణుని యొక్క అనుగ్రహము వలన ఆ రాజు అష్టైయైశ్వర్యములు పొందెను. "ఇదిఅంతయు దైవసంకల్పమేగాని నా సంకల్పమేమున్నది. మీ ఇష్టమొచ్చినట్టు చేయవలెను"అని చెప్పి రాజుగారు రెండు గ్రామాలు వారి స్వాధీనం చేసెను. అప్పటి నుంచి బ్రాహ్మణుడు ఇహమందు అష్టయైశ్వర్యములు పొందిపుత్రపౌత్రాభివృద్ధిగా సుఖమును అనుభవించి, అంత్యమందు కైలాసము పొందినవాడయ్యెను.

అప్పటి నుంచి ఆ ఇందుమతి వలన విన్నవారు జగమంతా వ్రతం చేసినవారైరి. "వారు చేసిన వ్రతం నీవు చేసితివి. కథలోపమైన వ్రత లోపము కారాదు. భక్తి తప్పినా ఫలము తప్పరాదు." ఈ వ్రతము సువ్రతమస్తు.

కథ సమాప్తం

గౌరిపౌర్ణమి హారతి పాట

ఉదయించె తూర్పున ఒప్పైన కళలతో యలమ చంద్రుని కాంతులివ్వరమ్మ మంగళం జయమంగళం 1

పానకము, వడపప్పు, పనస, మామిడిపండ్లు తేరమ్మ ఖర్జుర అరటిపండ్లు మం.జ.2

చలిమిడి, వడపప్పు సానమీద గంధంబు ఘనముగా నీపూజ గంభీరుడా మం.3

కలుప వన్నెల ఇల్లు చందమామయ్యకు అలరారు పువ్వులు, అక్షితాలు మం.4

పున్నమానోమని పూని మీకుంటేను అన్ని నోముల కంటే అధికము ఫలము మం.5

వన్నెల నీకోర్కె వేలదుల తీర్చంగ సకల సంపూర్ణంబు చంద్రునకు మం.6

అన్ని పండ్లు, పాలు అతిరసంబులతోను పాయసంబులు మంచి ఫలరసములు మం.7

పూని వేడుకలతోను పొదలలో తిరగమని కానుకలు మారు కలువలకు మ్రొక్కు మం.8

పచ్చని పోకలు, పండ్లు తమలపాకులు సర్వంబు సమర్పించు చంద్రునకు మం.9

సన్నజాజులు మొదలు చక్కని కుసుములు, మాణిక్యములు మంచి మల్లెపూవులు మం.10

ఆకాశగంగలో అందులో తులసమ్మ చల్లని సంపూర్ణ చంద్రునకు మం.11

పుస్తులు, తోరములు, పుల్లదబ్బ పండ్లు పళ్ళెరములో పెట్టి పాడరమ్మ మం.12

పూనెయ్యలు, గంగలో పుచ్చుకొని చల్లని సంపూర్ణ చంద్రునకు మం.13

ప్రదక్షిణములు తిరిగి పట్టి జల్లెను,స్త్రీలు పలుకరేమి మీకు పగవాళ్లమా మం.14

కరుణించి మా యందు కన్నెత్తి దలచితే కొదువ తీరే మాకు వరములు యొసగే మం.15

ఎంత వేడినగాని ఏదయా నీదయా రాదు మా మీద ఒరగది తమ్ముడా మం.16

పాపమున కుండగా పణతులను బాధింప పరమ క్రోదమునకు రామచంద్ర మం. 17

గురుని ఇల్లాలుతో గూడినందున చాలా నల్లకళంకము వచ్చె చందమామ మం. 18

రాత్రి సంచరించున తేజరాజందురు నీవు నతి దొంగవో చందమామ మం. 19

పూర్వకాలమునందు పాపము చెందిన రోజురోజున క్షిణించు చందమామ మం. 20

రోహిణి భర్తవై రోజుకోక రూపమున అమావాస్య నాడు అగుపడకుము. మం. 21

కలువలకు స్నేహితుడు శంకరుని శిరములో నెల నెలకు బాలుండునె వరింపుమా మం. 22

నిండు వేడుకలతోను పణతులు మ్రొక్కెదరు దండివారము మాకు దయచేయుడు మం. 23

కరములను, కడియములను ఇంకటంచులు మరి బంగారు పళ్ళెరములో నివ్వలించు మం. 24

నిండు పున్నమి నాడు, చంద్రగ్రహణము నాడు గంగకును గౌరికిని నొయింతురు మం. 25

వాకిటను పందిర్ల మంచాలు వేయింతురు కోళు కనపడకుండ మూయింతురు మం. 26

నెయ్యిముద్దలను పోయింతురు అలలకు, బాలలకు నోయింతురు మం. 27

పట్టుచీరలు కట్టి పచ్చమల్లెలు ముడుచుకొని పచ్చాకు మిడియములు చేతబూని మం. 28

ఎర్రచీరలు కట్టి, ఎర్ర రవికలు తొడిగి, ఎర్ర పర్యములు చేతబూని మం. 29

పట్టుచీరలు కట్టి, పుట్ట మల్లెలు ముడిచి, పట్టు విడియములు చేతబూని మం. 30

ప్రేమతో తండ్రిని పిలుపుకు వచ్చెను అత్తింటి గౌరికును పంపించరమ్మ మం. 31

అలుకులు చిలుకులు శృంగారముగులకు ప్రేమతో ఈగరు పెట్టుటెవరు మం. 32

అశ్వయుజ పున్నమున గౌరీదేవినోము కార్తీక సోమవైనాగ వ్రతములన్ని మం. 33

పన్నెండు సేరులది వంకటూయాలు ప్రేమతో ఈగరు ఊగెటెవరు మం. 34

గారెలు, బూరెలు, కకూర, అరిసెలను, కుడుములను పెట్టుటెవరు మం. 35

పప్పు అప్పడములను పరమాన్నములతోను పచ్చళ్ళు కూరలు ఈనగరు పెట్టుటెవరు మం. 36

మీ వాళ్ళ యింటికెళ్ళి యేమేమి తెచ్చేవు సిగ్గుపడకుండ చెప్పవమ్మ మం. 37

మా వాళ్ళు పేదలు మాకేమి యిచ్చేరు కుసుమదండొక్కటి కుత్తిగంటి మం. 38

ఎల్లరాజ్యములిచ్చు ఎక్క గుఱ్రములిచ్చు ఎక్కుమని పరమేశ్వరుడానతిచ్చు మం. 39

అటుపైన మీవాళ్ళు అడ్డు రాకుంటేను కోరిన కోరికలు కోటినిచ్చు మం. 40

అడ్డ మామిడిపండ్లు మీకుమేమిచ్చాము అడ్డాల బాలురను మాకియ్యరమ్మ మం. 41

మంచి మామిడిపండ్లు మీకుమేమిచ్చెదము మంచాన బాలురను మాకియ్యరమ్మ మం. 42

తూరుపు దేశాన తుంబపూవు రథమెక్కి పారమ్మ పరమేశ్వరుడా త్రోవరాగాను మం. 43

పణతులారా మీరు పల్లకున్నారేమి పళ్ళెరాన కర్పూరజ్యోతి యియ్యరమ్మ మం. 44

పడమట దేశాన పత్తిపూవు రథమెక్కి పారమ్మ పరమేశ్వరుడా త్రోవరాగాను మం. 45

పణతులారా మీరు పల్లకున్నారేమి పళ్ళెరాన కర్పూరజ్యోతి యియ్యరమ్మ మం. 46

దక్షిణ దేశాన దబ్బపూవు రథమెక్కి పారమ్మ పరమేశ్వరుడా త్రోవరాగాను మం. 47

పణతులారా మీరు పల్లకున్నారేమి పళ్ళెరాన కర్పూరజ్యోతి యియ్యరమ్మ మం. 48

ఉత్తర దేశాన వుల్లిపూవు రథమెక్కి పారమ్మ పరమేశ్వరుడా త్రోవరాగాను మం. 49

పణతులారా మీరు పల్లకున్నారేమి పళ్ళెరాన కర్పూరజ్యోతి యియ్యరమ్మ మం. 50

జయమంగళం ! జయమంగళం !!

సంపూర్ణం

భవాని గిఫ్ట్స్ & డెకరేషన్ సెంటర్
హైస్కూల్‌రోడ్, కాశీబుగ్గ - 532 222
మావద్ద గిఫ్ట్ ఐటమ్స్ మరియు అన్నిఫంక్షన్‌లకు, డెకరేషన్ ఐటమ్స్ లభించును.